# సామినేని రామారావు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం ప్రతినిధి , ప్రజాజ్యోతి:** ఇటీవల దారుణ హత్యకు గురైన చింత కాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా పరామర్శించారు. బుధవారం మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు మంకెన రమేష్,వంకాయలపాటి లచ్చయ్య,గురిజాల హనుమంతరావు, బొడ్డు వెంకట్రామయ్య, సామినేని అప్పారావు, పాపిటి రంగారావు,సామినేని బాబురావు,గడ్డం శ్రీనివాసరావు,వేముల నర్సయ్య తదితరులు రామారావు నివాసానికి వెళ్లిన సందర్భంలో అక్కడ నుండి

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

గురువారం | 6 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 4





# భద్రాచలం గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలపాలి

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రెండు రాష్ట్రాల సీఎంలకు తుమ్మల లేఖ
- ఏపీలో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో లేఖ
- భద్రాద్రి రాముడు తెలంగాణలో
- శ్రీ రాముడి భూములు ఆంధ్రాలో
- పరిపాలనా సమస్యలు, గిరిజనుల ఇబ్బందులు
- డంపింగ్ యార్డ్ కు సైతం స్థలం లేని దుస్థితి
- చారిత్రక అనుబంధం ప్రస్తావించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ,తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు రేవంత్ రెడ్డి లకు తెలంగాణ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు బుధవారం కీలక లేఖ రాశారు.ఆంధ్రప్రదేశ్లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో భద్రాచలం పరిసర ఐదు గ్రామాలను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని,పునర్విభజన చట్టంలోని ఉభయ రాష్ట్రాల చర్చల సందర్భంగా ఈ అంశాన్ని సానుకూలంగా చర్చించి తెలుగు ప్రజల ముఖ్యంగా భద్రాద్రి, ఐదు గ్రామాల ప్రజల తీరని వేతలు తీర్చేలా ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి తుమ్మల విన్నవించారు.పునర్విభజన చట్టంలోని భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న యాటపాక,కన్నాయిగూడెం,పిచుకలపాడు,పురుషోత్తపట్నం,గుండాల పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రానికి చేర్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.భద్రాచలం చారిత్రక అనుబంధం తుమ్మల లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం 2014 రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం పట్టణం తెలంగాణలోకి వచ్చినప్పటికీ, దీని చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను ఆంధ్రప్రదేశ్ లో కలిపారని పేర్కొన్నారు.గిరిజనుల కష్టాలు, అంతర్రాష్ట్ర తనిఖీలు ఈ గ్రామాల ప్రజలు,ముఖ్యంగా ఆదివాసీ కుటుంబాలు,ఆ రోగ్యం, విద్య, రవాణా వంటి

మిగతా 2 లో...



## అభివృద్ధి సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయి

- చేతి గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా ఆమె వెంగళరావు నగర్ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గెలుపునకు

మిగతా 2 లో...



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు మాదే

- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని మాగంటి సునీతమ్మ అఖండ మెజార్టీ తథ్యం
- ఎమ్మెల్సీ తాత మధుసూదన్



**తిరుమలాయ పాలెం, నవంబర్ 5, ప్రజాజ్యోతి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ తాత మధుసూదన్, తిరుమలయపాలెం టిఆర్ఎస్ మండల నాయకులు వెంగళరావు డివిజన్ పరిధిలో

మిగతా 2 లో...

## నడిరోడ్డుపై గుంతలు..



- వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం
- గుంతలు తప్పించబోయి ప్రమాదాలు

**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** రఘునాధపాలెం మండలం ఖమ్మం నుండి ఇల్లందు ప్రధాన రహదారి కావడంతో ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. భారీ వర్షాల కారణంగా రోడ్డుపై అక్కడక్కడ ఏర్పడిన పెద్ద గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కాలంలో గుంతలును తప్పించబోయి. బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ గుంతలు కనిపించగా ఇటుగా ప్రయాణించే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. రఘునాధపాలెం మండలం లోని రోడ్డు అంతా పెద్ద రెండు మూడు చోట్ల పెద్ద గుంటలతో నిండి పోవడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్లరహదారి ఉపరితలం దెబ్బతిని, పలుచోట్ల గుంటలు ఏర్పడ్డాయి. ఈ గుంటల్లో వాహనాలు ఇరుక్కుపోవడం, సంతులనం కోల్పోయి పక్కకు జారిపడడం వంటి ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. స్థానిక ప్రజల ప్రకారం, ఈ రహదారిపై రోజూ మట్టి టిప్పర్ లారీలు వందలాది వాహనాలు ప్రయాణి స్తున్నాయి. అయితే రహదారి గుంతలు పరిస్థితి దారుణంగా ఉండడంతో చిన్న పొరపాటుకే ప్రాణనష్టం సంభవించే పరిస్థితి ఏర్పడింది. రోడ్డు మరమ్మత్తుల కోసం పలుమార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరమైన ఈ రహదారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలు జరగకముందే అధికారులు తక్షణమే స్పందించి గుంటలను పూడ్చి రహదారిని సరిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజల ప్రాణాలకు ప్రమాదం తథ్యమని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయి



(మొదటి పేజీ తరువాయి...)

ప్రచారం మొదలుపెట్టారు. షాప్ టు షాప్ తిరుగుతూ, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ,కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే భవిష్యత్తు బంగారమేనని వివరించారు. షాపులలో యజమానుల దగ్గరికి వెళ్లి అభివృద్ధికి కాంగ్రెస్ తిరిగి లేదని ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈనెల 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేశారు. పార్టీ ఏర్పడి అనతి కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జడ్పీ చైర్మన్ సరిత, కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ ఇందుప్రియ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## సామినేని రామారావు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి...)

మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఫోన్ చేసి రామారావు కుమారుడు సామినేని విజయ్ తో మాట్లాడించారు. మాజీ ఎంపీ నామ మాట్లాడుతూ జరిగిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రామారావు వంటి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అటు పార్టీకి, ప్రజా ఉద్యమానికి పెద్ద నష్టం అని అన్నారు. తనతో ఫోన్ లో మాట్లాడిన రామారావు కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. రామారావు హత్యను నామ తీవ్రంగా ఖండిస్తూ, దోషులను త్వరితగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ప్రజా నాయకులపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు మాదే

(మొదటి పేజీ తరువాయి...)

120, 121 బూతుల పరిధి లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు మాదేనని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని మాగంటి సునీతమ్మ అఖండ మెజార్టీ తథ్యమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు, బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని, కోరారు. బిఆర్ఎస్ పార్టీ విజయంతో ఏకపక్షంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు చైతన్యవంతులై బుద్ధి చెప్పాలని వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇంచార్జి ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, ఖమ్మం కార్పొరేటర్లు పగడాల నాగరాజు, బత్తుల మురళి, బోజడ్ల రామ్మోహన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలి...ఏఐకేఎస్

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆల్ ఇండియా కిసాన్ సభ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పత్తి పంటలను మండలంలోని మద్దులపల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాపనేని మాట్లాడుతూ....చేతికి వచ్చిన పంట అకాల వర్షానికి దెబ్బతినడంతో రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారన్నారు.పంటలు దెబ్బతిని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టం జరిగిన పంటను అంచనా వేసి ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రైతులను ఆదుకోకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో మంత్రుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నందిగామ కృష్ణ, కర్లపూడి వెంకటేశ్వర్లు,పెండ్యాల నాగేశ్వరరావు,తుమాటి నాగేశ్వరరావు,బాధిత రైతులు పద్మ,సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం గ్రామ పంచాయతీలు
# తెలంగాణలో కలపాలి

(మొదటి పేజీ తరువాయి...)

అవసరాల కోసం సహజంగానే భద్రాచలం పైనే ఆధారపడుతున్నారని తుమ్మల వివరించారు.అయితే రాష్ట్ర సరిహద్దు మార్పుతో ప్రతి చిన్న పనికి అంతర్రాష్ట్ర తనిఖీలు,వైద్య అత్యవసరాల్లో ఆలస్యం,పాఠశాలలు,హాస్టళ్లకు చేరడంలో ఇబ్బందులు,అభివృద్ధి పనుల్లో అధికార పరిధి గందరగోళం లాంటివి ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతం, సమన్వయ లోపం ఈ మండలాల పరిధి ఎల్ డబ్ల్యూఈ సున్నిత ప్రాంతం కావడంతో శాంతిభద్రతల సమన్వయంలో రెండు రాష్ట్రాలకు సవాళ్లు పెరిగాయని తుమ్మల తన లేఖలో స్పష్టం చేశారు. పరిపాలనా సులభతరం కోసం ఈ ప్రాంతం ఒకే రాష్ట్రానికి చెందడం ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు.దేవస్థానం భూములు ఏపీలో ప్రసిద్ధ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, అనుబంధ ఆలయ ఆస్తులు, భూములు పురుషోత్తపట్నం ఆంధ్రప్రదేశ్లో ఉండటం వల్ల రికార్డులు,పరిపాలన, అభివృద్ధి ప్రణాళికల్లో చిక్కులు ఎదురవుతున్నాయని తుమ్మల పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్, ఇతర దేవాలయ అవసరాల కోసం భూములు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం భద్రాచలం పట్టణం మాత్రమే ఇక్కడ ఉందని ఐదు గ్రామాలను తెలంగాణలో కలిపి భద్రాచలానికి అనుసంధానం చేస్తే భద్రాద్రి రామయ్య ఆలయం అభివృద్ధి, గిరిజన సాంప్రదాయ చారిత్రాత్మక వైభవం అలారారుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ మధ్యలో ఆంధ్ర మళ్ళీ తెలంగాణ ఉండటం వల్ల అనేక చిక్కులు ఎదురవుతున్నాయని ప్రస్తావించారు. ప్రజల దశాబ్దాల డిమాండ్ రాజకీయ కోణం కాదని స్పష్టం గత పదేళ్లుగా ఈ గ్రామాల కలయికపై గిరిజన సమాజం, ప్రజా సంఘాలు,స్థానిక గ్రామ సభల నుంచి తరచూ అభ్యర్థనలు వస్తూనే ఉన్నాయని, ఇది రాజకీయ కోణం కాదని , పూర్తిగా ప్రజల మనోభావాలు, పరిపాలనా ప్రయోజనాలపై ఆధారపడిన డిమాండ్ అని తుమ్మల లేఖలో చెప్పారు.ఏపీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో పరిశీలించాలని అభ్యర్థన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న జిల్లా సరిహద్దుల పునర్విభజన ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని, ఈ ఐదు గ్రామాలను ఆంధ్రప్రదేశ్ నుంచి మినహాయించి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో వాటిని తెలంగాణకు పునరుద్ధరించే అంశాన్ని పరిశీలించాలని తుమ్మల కోరారు.ప్రజల దశాబ్దాల ఆకాంక్షకు న్యాయం చేయాలి.తుమ్మల విశ్వాసం దశాబ్ద కాలంగా తెలంగాణ లోని భద్రాచలం ఐదు పరిసర గ్రామాల ప్రజలు ఆకాంక్ష నెరవేర్చేలా అటు కేంద్ర ప్రభుత్వం ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద మనసుతో అంగీకరించాలని మంత్రి తుమ్మల అభ్యర్థించారు. రెండు రాష్ట్రాల కలసి పని చేసే భావంతో ఈ అంశం పరిష్కార దిశగా అడుగులు పడతాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులు రెవిన్యూ శాంతి పద్ధతుల సమస్యలు పరిష్కారానికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుందని తుమ్మల పేర్కొన్నారు. భద్రాద్రి రాముడు తెలంగాణలో భూములు మాత్రం ఏపీలో ఉండటంవల్ల రామయ్య సేవలకు తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. పునరుభజన చట్టం ఉభయ రాష్ట్రాల చర్చలలో కేంద్రం ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా చర్చించి భద్రాచలం పట్టణానికి పరిసర గ్రామాలను అనుసంధానం చేసేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## రైతు సంఘం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం నేత నల్లమోతు మోహన్ రావు



**తల్లాడ, నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండల కేంద్రం లో స్థానిక వాసవి ఫంక్షన్ హాల్ లో నవంబర్ ఆరో తేదీ గురువారం తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఉదయం 10 గంటలకు జరుగుతుందనీ సిపిఎం పార్టీ నాయకులు నల్లమోతు మో హన్ రావు తెలిపారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా అధ్య క్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు పాల్గొనచున్నారు. ఈ మహాసభలో రైతులు ఎదుర్కొంటు న్న సమస్యలు వ్యవసాయం నేటి పరిస్థితులు సుదీర్ఘ చర్చ భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించుకోవడం జరుగుతుంది కావున మండలంలోని రైతు సోదరులు వ్యవసాయరంగ నిపుణులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు సలహాలు ఈ మహాసభకు అందించి జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు.

## శత వసంతాల వేడుకలు జయప్రదం చేయండి

- సీపీఐ నాయకులు శ్రావణ్ కుమార్ పిలుపు..



**తల్లాడ, నవంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):** స్థానిక తల్లాడ మండల కేంద్రం లో సీపీఐ మండల సమితి సమావేశం మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సుదీర్ఘకాలం ప్రజల పక్షాన సమరశీల పోరాటం చేసిన చరిత్ర కలిగిన పేదల పార్టీ సిపిఐ శతవసంతాల వేడుక ఖమ్మంలో డిసెంబర్ 26న నిర్వహించ బోయే కార్యక్రమానికి తల్లాడ మండల వ్యాప్తంగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై ముందుకు సాగాలని లక్షలాది మందితో జరగబోయే ఆ సభ ఖమ్మం జిల్లా మొత్తం ఎర్రమయమయే కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంలోనే అమరవీరుల త్యాగాలను మరొక్కసారి గుర్తు చేసుకోవాలని వారి స్ఫూర్తితో నే వంద సంవత్సరాలు పూర్తి చేసుకునే పరిస్థితి వచ్చిందని వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని వాడవాడలా 100 సంవత్సరాలలో ఎర్ర జెండా చేసినటువంటి పోరాటాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తూ ముందుకు సాగాలని తల్లాడ వ్యాప్తంగా ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు అన్ని రకాలుగా పార్టీకి సహకారాన్ని అందించి డిసెంబర్ లో జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి విధంగా ప్రయత్నాలు జరగాలని కార్మిక కర్షక వర్గాల నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ సభ విజయవంతం కోసం పాటుపడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, సీనియర్ సిపిఐ నాయకులు తమ్మర వెంకటేశ్వర్లు, స్వర్ణ రాయప్ప, నాగమణి, అరవింద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం..కొల్లూరు డబల్ బెడ్రుమ్ ఏరియాలో కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు.బీఆర్ఎస్,బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులిచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని, ఉచిత విద్యుత్.. తదితర పథకాలతో ఎంతో లబ్ధి కలుగుతోందని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని ఇక్కడ నవీన్ యాదవ్ అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, సీనియర్ నేత సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలువ వడ్డు ప్రజలు కష్టాలు తీరేదెన్నడు

- చీకట్లో జీవనం కొనసాగుస్తున్న ప్రజలు
- ఓట్లు ఉన్నాయి మరి సంక్షేమం ఎక్కడ





**వేంసూరు నవంబర్ 5 (ప్రజాజ్యోతి)** వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో సొసైటీ వెనక ఉన్న కాలనీలో ప్రజలు దీనపరిస్థితి ఇది.మర్లపాడు గ్రామంలో కాలువ ఒడ్డు ప్రాంతంలో ప్రజలు జీవన పరిస్థితి మరి దీనంగా ఉంది,కరెంట్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు చిన్న పిల్లలతో వారి బ్రతుకులు కొనసాగిస్తున్నారు, ఒక్కొక్క సారి పాములు వారి ఇళ్లలలో కి వస్తున్నాయి అని చెప్పుకొచ్చారు, ప్రజాజ్యోతి ముందు వారి బాధలు పంచుకున్నారు ఈ కాలనీలో సుమారుగా 30 కుటుంబంలు నివాసం చేస్తున్నారు, మర్లపాడు పంచాయితీ లో 80 ఓట్లు ఉన్నాయి మేము గత అయిదు సంవత్సరాలు గా జీవిస్తున్నాము మాకు రావటానికి కనీసం రోడ్డుకుడా లేదు దయచేసి అధికారులు నాయకులు మమ్ములను ఆడుకోండి అని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఇల్లు ఇచ్చి ఆడుకోవాలని చెప్పుకొచ్చారు ఒంటెద్దు రాములమ్మ, సత్యవతి. మాదాసు మారెమ్మ, రాట్నాలమ్మ, ఎల్లమ్మ ప్రజా జ్యోతి ముందుకు వచ్చి వారి బాధలు మొరపెట్టుకొన్నారు.

# ముస్తఫా నగర్‌లో శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవ సమితి సేవాభావం ప్రశంసనీయం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ముస్తఫా నగర్ 18వ డివిజన్‌లో గత 7 సంవత్సరాలుగా నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిరుపేదలకు ఉచి త భోజనాన్ని అందిస్తున్న శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవ సమితి ట్రస్ట్ సేవ లు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంలో ట్రస్ట్ సభ్యులను 18 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తుపాకుల శ్రీను, కూరపాటి ఉదయ్, కూరపాటి మురళి,యర్రగొర్ల సురేష్ సన్మానించారు.ఆధ్యాత్మికతతో పాటు మానవతా సేవలో ముందుండే ఈ సమితికి గాను నాయకులు రూ 50,118 విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చిర్ర రవి స్వామి, సెక్రటరీ పుట్ట మల్లికార్జున్ స్వామి పాల్గొని నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమి తి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఆకాంక్ష వ్యక్తమైంది.

# హలో కామ్రేడ్ డిసెంబర్ 26న సీపీఐ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరండి

- సీపీఐ జిల్లా నాయకులు చింతల.రమేష్ పిలుపు.
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ వందేళ్ల వేడుక కార్యక్రమానికి విశేష స్పందన,ఆదరణ.



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** భారత గడ్డపై కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాడి వందేళ్లు ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు సందర్భంగా హలో కామ్రేడ్ డిసెంబర్ 26న సీపీఐ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరావాలని సీపీఐ జిల్లా నాయకులు చింతల. రమేష్ పిలుపునిచ్చారు.భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక రఘునాధపాలెం మండ లం చిమ్మపూడి గ్రామంలో కరపత్రాలు పంచుతూ ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ వందేళ్ల వేడుక కార్యక్రమానికి విశేష స్పందన,ఆదరణ వస్తుంది. ఈ సందర్భంగా చింతల.రమేష్‌మాట్లాడుతూ ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను గ్రామ గ్రామాన,పండుగ వాతావరణంలో, ఉత్సహపూరితంగా జరుపుకోవాలనీ,భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి డిసెంబర్ 26 నాటికి నూరు సంవత్సరాలు పూర్తయితాయని,నూరు సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను భావితరాలకు అర్ధమయ్యేలా ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన కోరారు.భారత స్వాతంత్రం కంటే ముందుగాని, తర్వాత గాని జరిగిన ప్రతి ఉద్యమంలో, ప్రతి పోరాటంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు.నాడు దేశంలో వున్న, దొరలు, దేశముఖ్ లు, జమీందారులకు,వ్యతిరేకంగా పేద ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాల భూములను పేదలకు, పంచిన ఘనత సిపిఐ దని ఆయన అన్నారు.నీ బాంచెన్ అనే సంస్కృతికి వ్యతిరేకంగా, ప్రజలను చైతన్యం చేసి వారిని పోరాటాల వైపు నడిపించి,ప్రతి ఒక్కరిని,ఎవరికీ భయపడకుండా ప్రశ్నించే తత్వం తీసుకొచ్చిందనీ ప్రజలలో ఆ విధమైన చైతన్యం తీసుకొచ్చింది కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు.ఎందరో కమ్యూనిస్ట్ యోధనీ,యోధులు ఎర్రజెండా కోసం ప్రాణ త్యాగాలు చేశారని,వారి పునాదుల మీద ఆశయాల సాధనకై భారత గడ్డపై కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాడి వందేళ్లు ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు సందర్భంగా హలో కామ్రేడ్ డిసెంబర్ 26న సీపీఐ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జూల.వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు. వెంకట రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల.సత్యనారాయణ, శాఖ సభ్యులు విష్ణుమూర్తి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైన్, బెల్ట్ షాపులు తొలగించాలని అబ్కారి అధికారులకు వినతి



**తల్లాడ, నవంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):** భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో వైరా ఆబ్కారీ శాఖ అధికారులకు బిజెపి సీనియర్ నాయకులు ఆపతి రామారావు బుధవారం వినతిపత్రం అందించారు. తల్లాడ సెంటర్ నుండి మల్లారం వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో రెండు పాఠశాలలు, ఒక కళాశాల, ఒక అటవీ శాఖ కార్యాలయం, ఒక కంటి ఆసుపత్రి, ఒక విద్యుత్ కార్యాలయం, అనేక నివాస గృహాలు ఉన్నాయి. ఈ రహదారి రోజూ వందలాది మంది ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగించే అత్యంత రద్దీ ప్రాంతం.ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ వైన్ షాప్, దానికి అనుబంధంగా పనిచేస్తున్న 7 నుండి 8 బెల్ట్ షాపులు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తాగుబోతులు ప్రతి రోజూ ఆ ప్రాంతంలో తాగి సంచరిస్తూ మహిళలకు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పిల్లలు ఈ వైన్ షాపులను ల్యాండ్‌మార్క్‌లుగా చూపిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడడం, తాము కూడా ఆ డ్రింక్ కావాలని అడగడం వంటి ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని తల్లిదండ్రులు బాధ వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు, కిరణ్ గౌడ్ కలిసి వైరా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి, హౌస్ ఆఫీసర్ ని కలసి ఆ ప్రాంతంలో ఉన్న వైన్ షాపు దానికి అనుబంధ బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు.ఈ విషయంపై హౌస్ ఆఫీసర్ స్పందిస్తూ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# పట్టుపురుగుల పెంపకం రైతులకు లాభదాయకం

- మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో గల నరసింహపురం గ్రామంలో వేమిరెడ్డి రంగారెడ్డి సేంద్రియ వ్యవసాయం పట్టుపురుగుల పెంపకాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించడం రైతులకు లాభదాయకమని ముఖ్యంగా పట్టు పురుగుల పెంపకం ఎంతో లాభ దాయకమని ఒక ఎకరం విస్తీర్ణంలో పట్టుపురుగు సాగు చేయడం ద్వారా సుమారు ఒక లక్ష రూపాయలు వరకు ఆదాయం సంపాదించవచ్చని ఈ పట్టుపురుగుల పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీని కూడా అందిస్తాయని ఈ సబ్సిడీను రైతులందరూ వినియోగించుకొని అధునాతన వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం చేయాలని ఆయన కోరారు రైతు రంగారెడ్డిని అభినందిస్తూ పట్టు పురుగుల పెంచుతున్న తనను రైతులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శీలం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకానికి మన దగ్గర అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని రైతులందరూ ఈ పట్టు పురుగుల పెంపకంతో అధిక లాభాలను గడించవచ్చని రైతులందరూ పట్టుపురుగుల పెంపకంపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులను అభినందన

- శ్రీనిధి పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అంజన బాబు

**మధిర ప్రజా జ్యోతి** రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకి శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నుండి ఎంపికైన విద్యార్థులు బి.ఉదయశ్రీ ఎం మౌనిక లను శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ బి అంజన్న బాబు అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి కబడ్డీ లో మధిర జోన్ లో మొదటి స్థానం సాధించి, ఖమ్మం–భద్రాద్రి ఉమ్మడి జిల్లా సెలక్షన్లలో పాల్గొని ఉమ్మడి జిల్లా టీంలో స్థానం సంపాదించిన వీరు ఈ నెల 8, 9, 10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏదూళ్ళ బయ్యారంలో జరుగనున్నరాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు ఎంపీ కావడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు, డైరెక్టర్ సిహెచ్ చందు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలు నేర్పడంలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ ఎప్పుడు ముందంజలోనే ఉంటుందని విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు గారు, పీ.డీ, ప్రవీణ్ కుమార్, శివ పి.ఈ.టీ, కరిష్మా విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## కుప్పకూలిన షాపింగ్ కాంప్లెక్స్ రేకుల షెడ్డు... తృటిలో తప్పిన పెను ప్రభావం



**తిరుమలాయపాలెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి :** ఎన్నో ఏళ్ల క్రితం షాపింగ్ కాంప్లెక్స్ ముందు వేసిన రేకుల షెడ్డు కుప్పకూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పిండిప్రోలు జాతీయ రహదారి పక్కన ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ముందు వేసిన రేకుల షెడ్డు సుమారు 35 ఏళ్ల క్రితం షాపింగ్ కాంప్లెక్స్ కు ముందు గ్రామపంచాయతీ వారు సిమెంటు రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు దీంతో అవి పాడైపోవడంతో నిత్యం వందలాది కోతులు పాడైపోయిన రేకులపై గంతులు వేయడంతో రేకుల షెడ్డు అకస్మాత్తుగా కుప్పకూలిపోయింది నిత్యం రద్దీగా ఉండే షాపుల వద్దకు కుప్పకూలి సమయంలో జనం లేనందున పెను ప్రమాదం తప్పిందని షాపుల యజమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణను సన్మానించిన మధిర ప్రెస్ క్లబ్




**మధిర ప్రజా జ్యోతి:** మానవ సేవే మాధవసేవ అంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు మధిర పట్టణంలో నిర్వహిస్తూ ఎక్కడ ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎంతోమంది రైలు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారినీ ముక్కలు ముక్కలు అయిన పురుగులు పట్టిన మృతదేహాలను సైతం తమ బంధువులకు అప్పగించి ఎవరు లేకపోతే స్వయంగా వారే అంచక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుతున్న ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ దోర్నాల రామకృష్ణను మధిర ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ మాట్లాడుతూ ఎంతోమంది అనాధలకు అభాగ్యులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి ఎంతో సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారి సేవలను చిరస్మరణీయమని వారూ ప్రశంసించారు.నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ .దోర్నాల రామకృష్ణ జ్యోతి మధిర మెయిన్ ప్రెస్ సభ్యులకు అభినందించారు.

## నవంబర్ 7న జాబ్ మేళా నిర్వహణ

- **జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**
- **భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్,ఖమ్మం లో 24 ఖాళీలకు ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం భారత్ హ్యుండాయ్ ప్రై.లిమిటెడ్,ఖమ్మం నందు సేల్స్ కన్సల్టెంట్స్(మేల్)– 22, సర్వీస్ అడ్వయిజర్ – 2 ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 7న శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం,మధిర,సత్తుపల్లి, కొత్తగూడెం లలో పని చేసే విధంగా సేల్స్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టుకు ఏదేని డిగ్రీ, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ గల 22 నుండి 30 వయస్సు కలిగిన యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల రూపాయలు ఉంటుందని అన్నారు.సర్వీస్ అడ్వయిజర్ ఉద్యోగాల ఖాళీలకు డీజిల్ మెకానిక్ / బిటెక్ మెకానిక్ అర్హత గల 22 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ,యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.మొత్తం 24 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 7036902902 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

- **పకృతి సోయగల మధ్య ఎత్తయిన గూని గుట్టలో వెలసిన స్వయంభు వెంకటేశ్వర స్వామి**
- **మంత్రి పొంగులేటి చొరవతో నాలుగు కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం**
- **భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ కూచిపూడి జగదీష్**



**తిరుమలాయపాలెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి గ్రామానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, జల్లేపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎత్తైన గునీ గుట్టలో స్వయంభు వెంకటేశ్వర స్వామి వెలిచారని గత 70 సంవత్సరాల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కొంత కాలం పాటు పురుషోత్తయిగూడెం గ్రామానికి చెందిన రామలింగయ్య కు కలలో కనిపించి ఫలానా గునీ గుట్టలో నేను స్వయంభు వెల్చానని కనిపించడంతో తెల్లారి మరసటి రోజు ఆ గుట్ట పైకి కొందరు గ్రామస్తుల సహాయంతో పైకి వెళ్లి చూడగా అక్కడ వెంకటేశ్వర స్వామి సొరంగంలో విశాలంగా వెలిసి ఉన్నాడు అప్పటి నుండి ఆయన వృద్ధాప్యం వరకు ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు అనంతరం తన కుమారుడు నిర్వహించగా ఇరువురు వృద్ధాప్యం చెందడంతో జల్లేపల్లి గ్రామానికి చెందిన పోట్ల రామకృష్ణయ్య కొన్నిసంవత్సరాలు పాటు ఉత్సవాలను నిర్వహించారు. అంతకుముందు సరేనా రహదాసౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తరుణం లో భక్తులు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం లో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి భక్తులు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి ని ప్రాధేయపడగ సుమారు నాలుగు కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు వెంకటేశ్వర స్వామికి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తామని ఈ వేడుకల్లో చుట్టుపక్కల పురుషోత్తయిగూడెం, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయి పేట, పడమటి తండా, గిరిజన తండాల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని పూజిస్తూ తమ కోరికలను కోరుకుంటారని ఎంతో మహిమగల వెంకటేశ్వర స్వామిని ఆయనను భక్తితో పూజిస్తే వరాలు ఇస్తాడని ఆయన తెలిపారు రోడ్డు నిర్మాణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పనులు నడుస్తున్నాయని అతి త్వరలో బీటీ నిర్మాణం అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి తో వచ్చే కార్తీక పౌర్ణమి కల్లా ఉత్సవాల నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానాన్ని ఏర్పాటు చేయగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్, హెడ్ కానిస్టేబుల్ హరీష్, కోట్ల కిరణ్ అన్నదానాన్ని ప్రారంభించారు ఆయన ఎంతో సంతోషంతో భక్తులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా ప్రశాంతంగా తమ కోరికలు కోరుకొని ప్రశాంతంగా వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్, మేకల సైదులు, చిప్పరపల్లి రమేష్ పోట్ల నరేష్, దడిదల యుగంధర్, దడిదల రవి, దడిదల అశోక్, తురక వెంకన్న, దడిదల వెంకన్న గుర్రాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు గ్రామంలో రంగరంగ వైభవంగా తెప్పోత్సవం



**పాలేరు ఆర్సి నవంబర్ 05 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెప్పోత్సవం ను ప్రారంభించారు. గ్రామంలోని ఊరచెరువులో కనులవింధుగా తెప్పోత్సవం జరగ్గా, వేలాది మంది కనులారా తిలకించారు. ప్రధానార్చకులు ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులు, సాయిరామాచార్యులు, చిలకమర్రి స్వామినాథ్, స్వామి వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలక్ష్మి సత్యనారాయణ, ఈవో జగన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, పెండ్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, మొక్క ఉపేందర్, శ్రీవెంకటేశ్వర స్వామి అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మి నారాయణ, ఐ.రంగయ్య, ఎం. ఉపేందర్, ఐ. ప్రభాకర్, డైరెక్టర్లు దంతాల శ్రీను, అయిత గాని నాగరాజు, కొండ విజయ, మద్దెల విజయలక్ష్మి, అంబాల నాగేశ్వరరావు,భక్తులు చెన్నా విజయ్, గోపి, అంజయ్య, రామారావు, లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ మురళీ పాల్గొన్నారు.

## మనసున్న మారాజు యరమల పూర్ణచంద్రారెడ్డి బాధితుని మోకాలి శస్త్ర శికిత్సకు ఆర్థిక సహాయం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామానికి చెందిన కోట సామేలు కు ఆరు నెలలక్రితం జరిగిన ప్రమాదంలో మోకాలు ముక్కలు ముక్కలుగా విరగడంతో ఆరోగ్య శ్రీ ద్వారా ఖమ్మం ప్రవేటు హాస్పిటల్ లో ఆపరేషన్ చేశారు అయినా ఫలితం లేకపోగా కాలు మొత్తం డామేజ్ అయ్యి ప్రమాద కరంగా మారడంతో నిస్సాయక స్థితిలోమంచం పైనే ఉంటున్న సామేలు విషయా న్ని స్థానిక నాయకులు కోటా లోకేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూర్ణచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ఆయన సామేలు దగ్గరకు వెళ్లి స్థితిగతులను పరిశీలించి సహృదయంతో కృష్ణాజిల్లా తిరువూరు పట్టణంలో హన్షు ఎముకల హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడగా ఆపరేషన్ చేయుటకు సుమారు 1,20,000 వరకు ఖర్చవుతుందని చెప్పగా పూర్ణ చంద్రారెడ్డి దాదాపు సగానికి పైగా ఖర్చు భరీయించి సామేలుకి మనోధైర్యం చెప్పి ఆపరేషన్ చేయించడం జరిగింది.నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహా యం చేసిన యరమల పూర్ణచంద్రారెడ్డి కి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- **సిపిఐ, ఏఐఎఫ్ ఆధ్వర్యంలో నిరసన..**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని, సమాజంలో అవినీతి వ్యతిరేకంగా, అక్రమాలకు వ్యతిరేకంగా రాసే హక్కు జర్నలిస్టులకు ఉందని ఆ హక్కును కాలరాసే హక్కు ఏ ఏ శక్తులకు లేదని సీపీఐ 28వ డివిజన్ సెక్రెటరీ బియ్యాల రాజు అన్నారు. విలేకరులు వార్తలొస్తే వారి చేతులు కాళ్లు నరికేస్తామని కొంతమంది కుసంస్కారహీనులు మాట్లాడిన తీరును పలువురు మేధావులు, రాజకీయ పార్టీలు నాయకులు తో పాటు అధికారులు సైతం ఖండిస్తున్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... 'మీడియా స్వేచ్ఛను హరించడాన్ని , ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు. సమాజంలో జర్నలిస్టులకు నాలుగవ స్థానం ఉందని అటువంటి స్థానం ఉన్న విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కొత్త తరహా విధానానికి దారితీస్తుందని ఆయన విమర్శించారు. 'దాడులకు పాల్పడేలా వ్యవహరించిన వారిపై కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వాలు విలేకరుల హక్కులకు రక్షణ కల్పించాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన లో ఏఐవైఎఫ్ యువజన సంఘం 28,29,30వ డివిజన్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, పానమాకుల కృపాకర్, యువజన సంఘం సభ్యులు హనే, టేకుమట్ల ప్రభాకర్, బాబి, నాగేంద్రబాబు, సంపత్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి ఉన్నారు.